


"పాపా! పక్కింటి వాళ్ళింటికి వెళ్ళి టైమెంతయిందో కనుక్కురావమ్మా!" అన్నాడు ఆఫీసుకువెళ్ళే ఉన్నాహంలో ఉన్న కృష్ణ.

"ఒసేవ్, ఇన్నాళ్ళూ కదిలేవంటే ఫర్వాలేదు. సొంత గడియారాన్ని ఒలా అలగలేసుకొని ఉన్నా వాసా ఆ ఇంటి వాళ్ళనూ ఈ ఇంటి వాళ్ళనూ టైమెంతయిందో కనుక్కోవడం ఒక అలవాటు అయిపోయింది"— రాధ గొంతు కొంచెం కరుసంగానే ఉంది

"కొంచెం టైమెంతయిందని అడిగితే ఏమైనా మునిగి పోతున్నట్టు! చెప్పినంత మాత్రాన వాళ్ళింట్లో బంగారు రాసులు తరిగిపోతాయా! ఈ ఆడవాళ్ళకి ఇలాంటి చిన్న విషయాల్లోనే పట్టింపు. పొద్దున్నే కాఫీపొడి అరువు తెచ్చుకోవటం ఒక్క మాత్రం సిగ్గుండదు!" వ్యంగంగా అంటూ సెల్లో పైకే లేచేడు కృష్ణ.

"చెప్పిన వెంటనే ఇంట్లో సరుకులు మార్చి పెండా తెప్పిపెడ్తే ఎవర్నీ అడగక్కర్లేదు. పొద్దున్నే కాఫీ అందందే ఎక్కిరించి లేపుతావెందుకో? పైగా ఎత్తి పొడుపొకటి!" రోషంగా అంది రాధ

"దాన్ని అవేలా బజారు పాలుచేసింది నువ్వు కదూ! ఐనార్సం గాడికి ఎవడిస్తున్నట్టు? తీసుకువెళ్ళి రెండు నెల్లయింది. వాడి పత్తాలేడు" ఏదో తప్పుచేసినట్లు రాధనుద్దేశించి అన్నాడు కృష్ణ.

"అవును మరి. డ్రాయర్లో పడి కుళ్ళుతోంటే చూస్తూండలేక, అయిన్ని బాగుచేయించి పెట్టమని బతిమాలితే "పరేసని" తీసుకెళ్ళేరు. మీకే నిజంగా శ్రద్ధ ఉంటే వెళ్ళి తెచ్చుకోరాదూ? అయినా పట్టుకొచ్చి చేతికియ్యాలి. పట్టుపట్టి కూర్చోక పోతే, అది మన సొత్తే గదా, తెచ్చుకోడానికేం నామర్దా..! ?"

"పుట్టింటి నుంచి ఏం సొమ్ము సారం... పెట్టాడులే మీ నాన్న ఇంతోటి బోడి వాచీని!"

చెప్పి పెడిచాడు.

"లేకపోతే ? ఆ మాత్రం దిక్కులేదుగా మనకి చూస్తున్నాగా ఈ ఆరేళ్ళనుండి ఎన్నెన్ని కొని పారేస్తున్నారో ?" పుట్టింటి సన్నుండుకు త్రిప్పి కొట్టింది

"అయినా ఆలస్యం ఎలాగా అయింది పాపా ! నువ్వు పోయి ఆడుకోవమ్మా" అని, రాధ భుజం చుట్టూ చేతులువేసి తన వైపుకు లాక్కుంటూ "రాధీ ! ఏదో హాస్యానికంటే అంత కోపం అంతే ఎలాగా ? ఏదీ ఒక్క చిరునవ్వు ఈ దీనుడి పొకెట్టులో పారెయ్యి లేకపోతే నాకేమీ తోచదు" అని లాలించబోయాడు

రాధ పట్టు విడిపించుకుంటూ "అవే వస్తి అవేయడం, తర్వాత ఈ నాటకం మీ సంగతి తెలియం దెవరికి వదలండి, అవతల బోలెడు పనుంది" అంది

"ఓస్ ! నీకేం పనుందో నాకు తెలుసు కానీ, నీకు మాత్రం కోపం పోయిందంటే గాని వదలను" అన్నాడు ఇంకొంచెం గట్టిగా పట్టుకుంటూ

"బాబూ నా కేం కోపం లేదు మీరు ఆఫీసుకు వెళ్ళరా ఇవాళ ?"

"ఓ ! ఆ సంగతే మరచి పోయా దేవిగారి లాలనలో "ఒక్కసారి" "నో నో" "ఆ" ! "ఒక్కటంటే ఒక్కటి " "థ్యాంక్యూ" పెదిమలు తుడుచుకుంటూ "ఛీ" ! "ఇంకా చిన్నతనం ఒదల లేదు ఆ వాచీ సంగతేదో మాత్రం కనుక్కోండి" సమయం చూసి ఎత్తి అడిగింది

"రైట్ ! ఆలోచిద్దాం" అంటూ ఆఫీసుకి లేటయి పోయిందని గాభరాగా వెళ్ళిపోయాడు కృష్ణ.

కృష్ణ ఆఫీసులో అడుగు పెట్టేసరికి గడియారం "పదిన్నరయిందిరో !" అని ఒక గంట కొట్టి హెచ్చరించింది అలవాటు ప్రకారం కుడి ప్రక్కకు చూశాడు పదిహేను నిమిషాల క్రితమే అటెండెన్సు రిజిస్టరు మేనేజర్ గదిలోకి వెళ్ళి పోవడంతో బోసిపోయిన బల్ల వెక్కిరింతగా నవ్వుతూ కనపడింది బిక్కు బిక్కుమంటూ ఆఫీసరు గదిలోకి వెళ్ళేడు

"ఈ వేళేమిటి సంగతి ? నువ్వు చెప్పే అబద్ధాలు ఎన్నాళ్ళు నమ్మమంటావ్ ? నే నెంత డిసిప్లిన్ లైక్ చేస్తానో దాన్ని నువ్వు అంత వ్యతిరేకిస్తున్నట్లు కనపడుతోంది" కఠినంగానే ఉంది ఆఫీసరు గొంతుక

"లేదుసార్ ! ఈ వేళ నిజం చెప్పేస్తున్నా నా వాచీ రిపేరు కిచ్చి రెండు నెలలయింది ఇంకా నా దగ్గిర కదిరాలేదు అందువలనే ఈ మధ్య ఆలస్య మవుతోంది మీ డిసిప్లిన్‌ను వ్యతిరేకించడం నా ఉద్దేశ్యం ఎంత మాత్రం కాదు " వినయంగానే జవాబిచ్చేడు

"నీ వాచీ రిపేరుకని ఏ స్విట్జర్లెండో వెళ్ళి ఉంటుంది అది వచ్చేదాకా మరో ఏర్పాటేదయినా చేసుకో మరి" అంటూ ఎత్తి ఫైళ్ళ సముద్రంలో మునిగి పోయాడు

'రేపు తప్పకుండా నా వాచీ సంగతి తేల్చుకోవాలని' నిశ్చయించుకొని పనికుపక్రమించాడు

మర్నాడు శనివారం అవడం మూలాన్ని మధ్యాహ్నం అఫీసు నుంచి తిన్నగా జనార్థనం ఇంటికి బయలుదేరాడు ముందు మూర్తి హోటల్లో చూసి మరీ ఇంటికి వెళ్లడం మంచిదనిపించింది వెళ్ళే సరికి హోటలంతా ఖాళీగానే ఉంది అప్పుడప్పుడు "పెసరెట్టొకటి !" "ఒక రవదోస్తై" ఇత్యాది హోటలు వేదాల ఘోష మాత్రం వినిపిస్తోంది 'ఏ మూర్తీ !' ఏలా ఉంది బిజినెస్" అంటూ పలకరించేడు

"ఓ మోస్తరుగా ఉంది రారా ఎన్నాళ్ళకెన్నాళ్ళకిదర్శనం ఏమి టీ విశేషం ! ఇలా దయ చేసావు ?" అంటూ ఆహ్వానించేడు

"వెధవ గుమాస్తా ఉద్యోగం కన్నా గాడిద బతుకు మేలనుకో, ఇచ్చేవి నాలుగు జీతంరాళ్ళు చేయించేది వెట్టి చాకిరీ నీ పనే నయం, హాయిగా స్వంత వ్యాపారం"

"అలా అనకులే, మీ కంటే నెలాఖరుకు ఇంతని, నికరంగా వస్తుంది నాకు అలాటిదేమీ గా, ఎన్ని గొడవలు ? మొన్ననీమధ్యనే నమ్మకంగా ఉంటున్నాడనుకొన్న సర్వరు కుర్రాడు వంద రూపాయలు పట్టుకొని చెక్కేసాడు ఈ కాలంలో మనుష్యులని నమ్మకూడదనుకో ఏదీ సరే ఏంతీసుకొంటావు"

"ఏం వద్దు" కాఫీ ఒకటి పట్టుకురమ్మని, వచ్చిన సర్వరుతో చెప్పి పంపించేడు మూర్తి

"జనార్థనం ఇంటికని బయలు దేరాను ముందు ఇక్కడ ఉన్నాడేమో చూసి మరీ వెళదా మనుకున్నాను వాడు కనబడి చాల రోజులయింది"

ఇప్పుడు పూర్వం జనార్థనం కాదులే వాడు చాల మారిపోయాడు బంగారంలాంటి ఆ సేల్సుమన్ ఉద్యోగం మానుకున్నాడా— తర్వాత ఉన్న కొంచెం డబ్బుతోనూ వ్యాపారంలోకి దిగేడు అందులో కూడ దెబ్బతిన్నాడు ఎక్కడా నిలకడలేని మనిషి, నా దగ్గిర పార్కరుపెన్ సరిగ్గా వ్రాయడం లేదంటే బాగు చేయించి తీసుకొస్తానని పట్టుకెళ్ళి అప్పుడే ఒకటిన్నర నెలలయింది మనిషి అయిపు లేడు మళ్ళీ అదే కాకుండా ఇంకా అప్పుడప్పుడు ఇక్కడ తిన్న వాటికి బిల్లు కూడా బాకీ చెల్లించలేదు అడుగుదామంటే మనిషి కనిపించాలి గదా ! నీ దగ్గర కూడ ఏమైనా తీసుకున్నాడేమిటి కొంపదీసి ? వాడికీ మధ్య ఇదే వ్యాపారమని విన్నా" అని దీర్ఘం తీసాడు

"సుమారు రెండు నెలల క్రితమే వాడు మా ఇంటికి వస్తే బాగు చేయించి పెట్టమని మా ఆవిడ నా వాచీ ఇచ్చింది వాచీ లేకపోవడం మూలంగా ఎంత ఇబ్బందో నీకు తెలుసుగా ! ఇక వాడు రావడం లేదని, ఎన్ని పనులున్నా వెనుకకు పెట్టి నేనే బయలు దేరవలసి వచ్చింది నువ్వు చెప్పింది వింటే ఇంకా అనుమానం ఎక్కువ అవుతోంది సంగతేమిటో తెలుసుకుంటా" అంటూ అక్కడి నుంచి బయలు దేరాడు

వెళ్ళి కొట్టగానే సావిత్రి తలుపు తీసింది మనిషి పూర్వంకన్నా బాగా చిక్కింది మాసిన చీర అదీ చూస్తుంటే ఇంటి పరిస్థితులు బాగాలేవని తెలుస్తోంది "అరే ! అన్నగారా ! ఎంత కాలానికి మా మీద దయ కల్గింది ఒక్కరే వచ్చారేం ? వదినగార్ని, పాపని తీసుకురాలేదా ! ఏలా వీధిలో నుంచుని పోయారేం లోపలికి రండి

"ఏమమ్మా ! జనార్థనం ఇంట్లో ఉన్నాడా ?"

"లేరండి ఇప్పుడే వచ్చేస్తారు మీరు లోపలికి వచ్చి కూర్చోండి" అని చాప పరిచింది. ఎక్కడ నుంచో మురళి వచ్చి పడ్డాడు "మావయ్యా ఈ మధ్య నువ్వు రావడం లేదేం ? ఏం తెచ్చావు నాకోసం ?" అంటూ గారం చేసాడు. "అయ్యో పాపం ఈ కుర్రాడి కోసం ఈసారి ఒక్క మిఠాయి పొట్లమైనా తేలేదే ఎప్పుడూ ఉత్తి చేతులతో ఇక్కడకు రాలేదే" అని మనస్సులో కొంచెం బాధపడ్డాడు

"ఒరేయ్ మురళీ, మావయ్య ఎండలో వచ్చేరు మీద పడి అలా అల్లరి చేయకు" అంటూ గదమాయించింది వాడు మొహం వేలాడేసుకొని మళ్ళీ తన బొమ్మల దగ్గరకి పోయాడు

"అమ్మా— వీడు నా వాచీ బాగు చేయించాడా" ఆతృత ఉండబట్టలేక అడిగేసాడు

"ఏం వాచీ అండీ ? నా కసలు ఆ సంగతేమీ తెలియదు అడిగో— ఆయనే వచ్చేసారు అడగండి" అంది మాసిన గడ్డంతో వస్తున్న జనార్దనని చూపిస్తూ

"ఏరోయ్— త్రోవ తప్పివచ్చినట్లుందే ! ఎక్కడా ఈ మధ్య దర్శనాల్లేవు—" జనార్దనమే ముందు ప్రారంభించాడు

ఎక్కువ ఏమీ మాట్లాడకుండానే "ఆ వాచీ రిపేరు అయిందో లేదో కనుక్కుందామని వచ్చాను" అన్నాడు

"దుకాణంలో ఇచ్చి చాల రోజులయింది ఆ మధ్య ఎప్పుడో అడిగితే "రెగ్యులేట్" చేస్తున్నానన్నాడు"

"నెలల తరబడి రెగ్యులేషన్ ఏమిటిరా ? వాడి మొహం— పద వెళ్ళి చూసివద్దాం"

"ఈ మధ్య సావిత్రికి జ్వరం ఆ గొడవా, ఈ గొడవల్లో పడి అక్కడికి వెళ్ళడం పడ్డంలేదు నీ దగ్గరకి రావడం జరగలేదు రెండు మూడు రోజులలో నేను తెచ్చి ఇస్తాన్లే"

మూర్తి చెప్పిన దానితో ఏర్పడిన అనుమానం జనార్దనం మాటలతో ధృవపడి పోయింది కృష్ణ మనస్సులో ఇంక కోపం ఆపుకోలేక పోయాడు "నువ్వింత నీచుడి వని అనుకోలేదురా అలా మోసం చెయ్యడం ఎందుకు ? నీకు డబ్బు కావాలంటే తిన్నగా నన్నే అడగలేక పోయావా ? ఎలాగో అంటాలు పడి సర్దే ఏర్పాటు చేద్దును పూర్వం ఎన్నిసార్లు నీకు ఆ రకంగా సహాయం చెయ్యలేదు- అది మా అత్తవారు ఇచ్చిన వాచీ మా ఆవిడ ఎంతో బాధ పడుతోంది అది నా చేతిని లేదని"

హఠాత్తుగా కృష్ణ మాట్లాడ్డం తీరు చూసి సావిత్రి, జనార్దనంలు బ్రాంతిపడి పోయారు కుర్రాడికి ఈ గొడవేమీ అర్థమయినట్లు లేదు అదోలా వీళ్ల ముగ్గురిని చూస్తూ నుండి పోయాడు.

"నువ్వు ఎక్కడ తాకట్టు పెట్టావో చెప్తే పోసి విడిపించుకుంటా— లేదా నా చెప్పు ఒయుచేసి"

"ఛ ! అలాంటిదేమీ లేదురా రెండురోజుల్లో నేతెస్తానుగా— సావిత్రీ, వీడికి కొంచెం కాఫీ

55 వ పేజీ చూడండి

యురేనియం, థోరియం డిపాజిట్లకు కొరతలేదు. ప్లుటోనియం ఉత్పత్తిచేసే రియాక్టరు ఉన్నది. అయినా, దేశరక్షణని రేడియో ధార్మిక శక్తిని ఉపయోగించని ఆయుధాలతో పటిష్టం చేయవలసిందే కాని, అణ్వాయుధాలతో మాత్రం కాదు.

ఈ నాటి ప్రపంచంలో, కొత్తగా ఏ దేశమైనా అణ్వాయుధాలు తయారు చేసినంత మాత్రాన వాటి వల్ల ఆ దేశరక్షణ పటిష్టం అవుతుందనీ, వాటివల్ల గెలుపు లభిస్తుందనీ అనుకోవటం కేవలం అవివేకం.

ఎస్. బాపు (సాహా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్ (కలకత్తా)

* * *

అణ్వాస్త్రములతో మనము చైనాను బెదిరించలేము. ఒకరిపై ఒకరు అణ్వాస్త్రములు ప్రయోగించుకొనిన సర్వ నాశనము తప్పదు. మన స్వాతంత్ర్యమును దేశ శాంతికి, విశ్వశాంతికి ఎట్టి భంగము వాటిల్లకుండ కాపాడు కొనుట మనవిధి. చైనాను అణ్వాస్త్రములతో ప్రతిఘటించి రెచ్చగొట్టుటకన్న మన దేశమును సర్వ సమృద్ధిగా శక్తివంతముగా తయారు చేసుకొనే ఎట్టి తాకిడికైననూ ఎదిరించి నిలువ వలెను.

శ్రీమతి మోహన్ చంద్రప్రభ (బొంబాయి)

* * *

అణుబాంబులు పుష్కలంగా గల అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు, మరియు గత '62 సం.లో మన దేశంపై దాడి చేసి గత నెలలో తొలిసారిగా తన అణుబాంబు పరీక్షించిన చైనా, మొదలగు దేశములు "శాంతియుత సహజీవనం" కావాలంటూ ప్రచారం చేస్తున్నాయి. అలాంటప్పుడు "శాంతియుత సహజీవనం" అనే మార్గాన్ని మొట్టమొదటగా ప్రపంచానికి చూపించిన భారత దేశం, తన రక్షణార్థమై అణుబాంబులు ఎందుకు తయారు చేయరాదు ? తనపై ఎవరైన దాడి చేస్తే భారత దేశం తప్పకుండా ప్రతిఘటించి తీరుతుంది. అందుచేత ఆయుధం ఏదైతేనేం శత్రువును ఎదుర్కొనడానికి అన్ని విధాలా తయారై ఉండాలిగా ! ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా లేనంత మాత్రాన దేశాన్ని ఆ శత్రువుల పాలు చేయం గదా !

ఎ. జైమినిరావు (బరంపురం)

* * *

"కర్ర లేనివాడిని గొర్రె కరచింద"న్న సామెత మన తెలుగులో ఒకటి వాడినా వాడకున్న అవసరం వస్తే కాలానుసారంగా వాడతగిన శస్త్రాస్త్రాలు కలిగి ఉంటే ఎదటి వాడికి మనము కొంత భీకరంగా కనుపించుతాము నిజమే, శాంతి పద్ధతి మంచిదే. కాని పూరకే మీదికి వచ్చే దుష్టత్వాన్ని అరికట్టాలంటే దెబ్బకు దెబ్బ చూపించగల ప్రజ్ఞ ఉన్నదని రుజువు చెయ్యాలి శ్రీరాముడు శాంతమూర్తే, కాని అకారణంగా తన భార్య నపహరించిన దుష్టదైత్యుని శాంతి మార్గాన చక్క చేయలేనప్పుడు ఆయుధ బలముతో బుద్ధి చెప్పక తప్పింది కాదు హోమోపతి మందులు వాడుతున్న ప్రజ్ఞనిధి యగు అలోపతి సర్జన్ ఎలాగో, ఆధునిక వివిధాయుధ శక్తుల దండనిడుకొని శాంతి నెలకొల్పుటకు అట్టిదిశా చాణుక్యుని మంత్ర బలముతో నాడు చంద్రగుప్తుడు పది లక్షల సైన్యాన్ని కలిగుండ బట్టే గ్రీకు రాజగు అలగ్జాండరు పంజాబు నుండే ఇంటికి దారి పట్టాడు. కాబట్టి మనము అణ్వాస్త్రమును తయారుతో ఉంచుకొనుటయే తగిన పని.

చేరాల వేంకట రమణమ్మ, చేరాల భారతమ్మ, (గుంటూరు)

* * *

శాంతి స్థాపనార్థమై ప్రబోధించిన మహనీయుడు బుద్ధ భగవానుడుద్ధరించిన ఇద్ధరిత్రి జనయిత్రి పవిత్ర పాత్ర సత్యార్ష్య విపుల సస్య శ్యామలయుతో వర్థిల్లుటకే గాని ఈ భారతావనిని అణుధూళిని [illegible] కూడ కలుషితం చేయుటం అమానుషం. అసందర్భం. యూవత్ప్రజానీకమునకు దుష్ప్రయోజనం. మహాత్మాత్మ పండితాత్మ స్థాపితయాలయిన శాంతి మార్గములే శరణ్యము. అణు తయారీను శాంతి మార్గములలో ఒప్పందాలలో మనము పరదేశీయులచే మాన్పించటమే మన ప్రావీణ్యము. సుహృద్భావరాహిత్యము.

కల్యాణి (గద్వాల)

# రిక్షావాడి

39 వ పేజీ తరువాయి

ఏర్పాటు చేయరాదూ ?"

"నాకేమీ అక్కర్లేదు రెండు రోజుల్లో నా పస్తువు నాకు తిరిగిస్తే సరిపోతుంది. లేకపోతే మాత్రం పరిస్థితులు బాగుండవు— వెళ్తున్నా" అంటూ అనవలసిన నాలుగు మాటలూ అనేసి విసురుగా బయటకు వచ్చేసాడు.

రిక్షా ఎక్కుతూంటే "మామయ్యా ! అంటూ మురళి పరుగెత్తుకు వచ్చేడు ఏడ్పుమొహం వేసుకొచ్చే మురళిని చూస్తే అసహ్యం వేస్తోంది కృష్ణకు. ఈ వేళ విసుగ్గానే అన్నాడు "ఏం?" అని.

"నాకోసమేగా నాన్నతో దెబ్బలాడేవ్ నువ్వు"

"అవును"

"ఇదిగో నా వాచీ నువ్వు తీసుకో. ఇంక నాన్నతో దెబ్బలాడవుగదూ?" అంటూ గుప్పిట్లోంచి వాళ్ళమ్మ ఏదో తీర్థంలో కొనిచ్చిన రోల్డుగోల్డు బొమ్మ వాచీ చేతిలో పెట్టి మాట్లాడకుండా పారిపోయాడు.

హృదయం బరువెక్కింది. రిక్షా భారంగా ముందుకు సాగింది. ★

